మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 17.4.2025 | హైదరాబాద్ HYDERABAD | సంపుటి (Volume): 14 సంచిక (Issue): 312 వెల (Price) రూ.6.50 | పేజీలు: 12+4 Pages: 12+4


గురువారం, సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-33. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: చవితి పగలు 3-24 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ పూర్తి. వర్జ్యం: పగలు 12-03 నుంచి పగలు 1-49 వరకు. రాహుకాలం: పగలు 1-48 నుంచి పగలు 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-10 నుంచి ఉదయం 11-00 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: రాత్రి 10-39 నుంచి రాత్రి 12-25 వరకు.




కౌంట్‌డౌన్ 10

## తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్




కేంద్రానికి సీజేఐ ఖన్నా సిఫారసు

మే 14న బాధ్యతల స్వీకరణ

ఆరు నెలలకుపైగా పదవిలో..

› 7



# అడవిని పునరుద్ధరిస్తరా? జైలుకెళ్తరా?

కూల్చివేతల సమర్థనకు బదులు.. పర్యావరణంపై దృష్టిపెట్టండి

## కంచగచ్చిబౌలి భూముల్లో హరిత విధ్వంసంపై సుప్రీంకోర్టు నిప్పులు

- వంద ఎకరాల్లో యథాతథ స్థితిని పునరుద్ధరించాలి
- ఇందుకు ఓ ప్రణాళికతో ముందుకు రావాలి.. లేదా..
- అధికారులు ఎందరు జైలుపాలవుతారో చెప్పలేం!
- సెలవుల్లో బుల్డోజర్లతో చెట్లు ఎందుకు తొలగించారు?
- 1996 సుప్రీం మార్గదర్శకాలను ఎలా ఉల్లంఘించారు?
- హెచ్‌సీయూలో ఉన్న 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా నరకవద్దని మేం ఆదేశించగలం!
- 'కంచ గచ్చిబౌలి'పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం
- అక్కడి వన్యప్రాణులను ఎలా సంరక్షిస్తారో తదుపరి విచారణలో వివరించాలని ద్విసభ్య ధర్మాసనం ఆదేశం
- సీఈసీ నివేదికపై కౌంటర్ దాఖలుకు 4 వారాల గడువు
- సుమోటో కేసు తదుపరి విచారణ మే 15కు వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): కంచ గచ్చిబౌలి లోని వంద ఎకరాల్లో చెట్లను ధ్వంసం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం మీద సుప్రీంకోర్టు నిప్పులు చెరిగింది. ప్రభుత్వం ధ్వంసం చేసిన ఆ వంద ఎకరాలలో యథాతథ స్థితిని పునరుద్ధరించేందుకు ఓ ప్రణాళికతో ముందుకు రావాలని ఆదేశించింది. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఎంతమంది అధికారులు జైలు పాలవుతారో తమకు తెలియదని హెచ్చరించింది. చెట్లను కూల్చివేయడాన్ని సమర్థించుకోవడానికి బదులు.. అక్కడ పునరుద్ధరణ చర్యలు చేపట్టడం మంచిదని సూచించింది. వంద ఎకరాల్లో యథాతథ స్థితిని పునరుద్ధరించడం, పర్యావరణాన్ని కాపాడటం, ఆ స్థలంలోకి బుల్డోజర్ల రాక, అనుమతి లేకుండా చెట్లను కూల్చివేయడం వంటి అంశాల వరకే తమ విచారణ పరిమితమని స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వం చెట్లను తొలగించడాన్ని సుమోటోగా స్వీకరించిన కేసుపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ జరిపింది. ప్రభుత్వం తరపున అభిషేక్ మను సింఘ్వీ, మేనక గురుస్వామి, అమికస్ క్యూరీ కే పరమేశ్వర్, గోపాలశంకర్ నారాయణ్, బీ ద చేంజ్ వెల్ఫేర్ సొసైటీ తరపున సీనియర్ › 3వ పేజీలో

## అక్కడ ఆర్థిక దోపిడీ!

**కంచ గచ్చిబౌలి భూములపై నివేదికలో స్పష్టంచేసిన కేంద్ర సాధికార కమిటీ**

- 400 ఎకరాల తాకట్టు, వేలంపై స్టే విధించాలి
- చట్టాల ఉల్లంఘన, అక్రమాలపై విచారించాలి
- మార్గదర్శకాలను కాదని పర్యావరణ విధ్వంసం
- మినహాయింపుల మాటున అనేక చెట్ల నరికివేత
- వ్యతిరేకతను అడ్డుకునేందుకే పోలీస్ ఆపరేషన్
- వర్సిటీ భూముల్లో అరుదైన జీవవైవిధ్యం, శిలలు
- రికార్డుల ప్రకారం 400 ఎకరాలు హెచ్‌సీయూవే
- టీజీఐఐసీకి ఇంకా యాజమాన్యహక్కు రాలేదు
- పీసీబీ సీఎఫ్ఈ అనుమతులను రద్దుచేయాలి
- ఖాళీ భూములను సున్నిత జోన్‌గా గుర్తించాలి › 2
- సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించిన 69 పేజీల నివేదికలో కేంద్ర సాధికార కమిటీ
- నాలుగు వారాల్లో తుది నివేదిక ఇస్తామని వెల్లడి

"అడవులను పోలిన ప్రాంతాల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు తిలోదకాలిచ్చి పర్యావరణ విధ్వంసానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో చట్టాలను కూడా ఉల్లంఘించారు. ఉద్దేశపూర్వకంగానే పర్యావరణ అనుమతులు తీసుకోవద్దని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి సీఎఫ్ఈ (కన్సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్) అనుమతి తీసుకున్నారు. మినహాయింపు ఉన్న చెట్ల మాటున అన్నిరకాల చెట్లను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు."

-హెచ్‌సీయూ భూములపై సుప్రీంకోర్టుకు ఇచ్చిన నివేదికలో కేంద్రసాధికార కమిటీ



## స్మితా సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు

- హెచ్‌సీయూపై వైరల్ అయిన ఏఐ గిబ్లీ ఫొటోను రీట్వీట్ చేశారని అభియోగం › 2
- ఇకపై కార్టూనిస్టులపైనా కేసులు పెడ్తరేమో!: సౌత్‌ఫస్ట్ ఎడిటర్ అనూష రవిసూద్

## ఇకనైనా ప్రభుత్వం విధ్వంసాన్ని ఆపాలి

› 2



- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నం
- వన్యప్రాణుల పాలిట విలన్ రేవంత్‌రెడ్డి
- 400 ఎకరాలను కాపాడేందుకు కృషిచేసిన అందరికీ ధన్యవాదాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## సుప్రీంకోర్టు తీర్పు... సర్కారుకు చెంపపెట్టు

- కంచ గచ్చిబౌలిపై సుప్రీంకోర్టు ఆదేశాలు హర్షనీయం
- ప్రభుత్వం కండ్లు తెరిపించిన సాధికార కమిటీ రిపోర్ట్
- ఇష్టారీతిన వ్యవహరిస్తే సమాజం, కోర్టులు ఊరుకోవు
- ఎక్స్ వేదికగా మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందన › 2



## ఆ పదిమంది సంగతేంది?

- 21,093 మంది పరీక్షలు రాస్తే.. 21,103 మందికి రిజల్ట్ ఎట్లిస్తరు?
- అదనపు 10 మందిలో కాంగ్రెస్ నేత రాములునాయక్ కోడలు ఉన్నరా?
- గ్రూప్-1లో భారీ కుంభకోణం.. కోట్ల రూపాయలు చేతులు మారాయి
- సమగ్ర జ్యుడీషియల్ ఎంక్వయిరీతోపాటు సీబీఐ విచారణకూ ఆదేశించాలి
- బీజేపీ నాయకులకు మూటలు వెళ్తున్నయ్.. అందుకే సీఎంతో లాలూచీ
- బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు › 5

## హామీలపై నిలదీస్తే లాఠీచార్జ్

### మంత్రి పర్యటనలో పోలీస్ జులుం

- షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత
- తులం బంగారం ఏమైందని జూపల్లిని నిలదీసిన ఎమ్మెల్యే వేముల
- అరుపులు, కేకలతో గందరగోళం సృష్టించిన కాంగ్రెస్ నేతలు
- బీఆర్ఎస్ శ్రేణులపైనే లాఠీలతో విరుచుకుపడిన పోలీసులు
- నిజామాబాద్ కలెక్టర్ సాక్షిగా దాష్టీకం.. పలువురికి గాయాలు
- లాఠీచార్జిని నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించిన ప్రశాంత్‌రెడ్డి › 5
- సమాధానం చెప్పకుండానే సభ నుంచి వెళ్లిపోయిన మంత్రి



నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో బుధవారం జరిగిన మంత్రి జూపల్లి కార్యక్రమంలో ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ కార్యకర్తలపై విరుచుకుపడుతున్న కాంగ్రెస్ నేతలు, పోలీసులు

## దస్తావేజులు లేకుంటే వక్ఫ్ ఆస్తులు కాదంటారా?

**ప్రకటిత ఆస్తులను డీనోటిఫై చేయొద్దు!**

- హిందూ ట్రస్టుల్లో ముస్లింలను చేర్చుకుంటారా?
- వక్ఫ్ బోర్డుల్లో ముస్లింలు మాత్రమే ఉండాలి
- ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎవరైనా ఉండొచ్చు
- సుప్రీంకోర్టు ప్రతిపాదన.. వ్యతిరేకించిన కేంద్రం
- వక్ఫ్ పిటిషన్లపై నేడూ కొనసాగనున్న విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: వివాదాస్పద వక్ఫ్ సవరణ చట్టం-2025లోని పలు కీలక నిబంధనలపై స్టే విధింపునకు సుప్రీంకోర్టు బుధవారం ప్రతిపాదించింది. కోర్టులు 'వక్ఫ్'గా ప్రకటించిన ఆస్తులను డీనోటిఫై చేసే అధికారం, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో ముస్లిమేతరులకు చోటు కల్పించే నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేస్తామని కోర్టు ప్రతిపాదించగా, కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. అటువంటి మధ్యంతర ఆదేశాలు జారీచేసే ముందు తమ వాదనలు వినాలని కోరింది. వక్ఫ్ సవరణ చట్టం 2025ని సవాలు చేస్తూ దాఖలైన 75 పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. హిందూ మత ట్రస్టుల్లో ముస్లింలను కూడా భాగస్వాములుగా చేర్చుకోవడానికి అనుమతిస్తారా అని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను డీనోటిఫై చేయరాదని, అవి వక్ఫ్‌బై యూజర్‌గా ఉన్నా వక్ఫ్ బై డీడ్(ఒప్పంద పత్రాలు)గా ఉన్న వాటిని డీనోటిఫై చేయరాదని సుప్రీంకోర్టు పేర్కొంది.'ఎక్స్ అఫీషియో సభ్యులు మినహాయించి వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌కు చెందిన సభ్యులు అందరూ ముస్లింలు మాత్రమే ఉండాలి' అని ధర్మాసనం స్పష్టం చేసింది. తొలుత ఈ పిటిషన్లను హైకోర్టుకు నివేదించాలని భావించిన › 7వ పేజీలో




## క్యాడ్‌బరీ జెమ్స్‌లా డోలో 650 వాడకం

భారతీయుల తీరుపై డాక్టర్ వ్యాఖ్య.. వైరల్ › 7

## టైప్-5 డయాబెటిస్!

కొత్త రకం మధుమేహాన్ని అధికారికంగా గుర్తించిన ఐడీఎఫ్ › 7

పోషకాహార లోపంతో బాధపడే టీనేజర్లు, యువతకు ముప్పు

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 476**

## మరో రైతు ఆత్మహత్య

సాగు నష్టాలతో అప్పులపాలు › 11




సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం పాతర్లపహాడ్‌లో బుధవారం సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

## తడిసిన ధాన్యం.. ఏదీ పరిహారం?

- వడగండ్ల బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి
- నష్టపోయిన ప్రతి ఎకరానికి 50 వేల చొప్పున చెల్లించాలి
- సూర్యాపేట-దంతాపల్లి రహదారిపై రైతుల రాస్తారోకో › 11

## తులం బంగారం ₹98,100

- ఒక్కరోజే రూ.1,650 ఎగబాకిన తులం ధర
- దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ హైకి గోల్డ్ రేటు
- వెండికీ డిమాండ్.. కిలో రూ.1,900 జంప్
- అంతర్జాతీయంగా ఔన్స్ గోల్డ్ 3,318 డాలర్లకు



పసిడి ధరల పరుగులకు పట్టపగ్గాలు లేకుండాపోతున్నాయి. దేశ, విదేశీ మార్కెట్లలో ఆకాశమే హద్దుగా గోల్డ్ రేట్లు దూసుకుపోతున్నాయి. ట్రంప్ టారిఫ్ వార్‌తో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు.. భారతీయ విపణిలో తులం పుత్తడి విలువను లక్ష రూపాయలకు చేరువగా తీసుకెళ్తున్నాయి. › 8

# మళ్లీ తెరపైకి ఎస్టీ వర్గీకరణ ఉద్యమం

- ఎస్టీ ఉపకులాల వర్గీకరణకు పెరుగుతున్న డిమాండ్
- ఉద్యమానికి సిద్ధమవుతున్న ఆదివాసీ, ప్రజాసంఘాలు
- ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సన్నాహక సమావేశాలు
- అందులో భాగంగానే నేడు ఇల్లందులో బహిరంగసభ
- సభలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించే అవకాశం



మంచిర్యాల, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): తెలంగాణలో మరో సామాజిక ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తున్నది. రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ బిల్లు అసెంబ్లీ ఆమోదం పొందిన నేపథ్యంలో షెడ్యూల్డ్ తెగలు(ఎస్టీలు) కూడా వర్గీకరణకు గళమెత్తుతున్నారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్, పలు ఆదివాసీ ప్రజాసంఘాలు ఉద్యమానికి సిద్ధమయ్యాయి. ప్రభుత్వం 15శాతం ఎస్సీ కోటా రిజర్వేషన్‌లో మాదిగ ఉపకులాలకు 9 శాతం, మాల ఉపకులాలకు 5 శాతం, సంచార జాతులకు ఒక శాతం వర్తింపచేయాలని నిర్ణయించింది. అలాగే ఎస్టీలకు అమలు చేస్తున్న 10శాతం రిజర్వేషన్లను కూడా ఉపకులాల వారీగా, జనాభా ప్రాతిపదికన పంచాలని ఆదివాసీల నుంచి డిమాండ్ వినిపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల › 6వ పేజీలో

## చైనాపై టారిఫ్ 245%

› 8

- మరో 100 శాతం సుంకాలు పెంచిన అమెరికా
- ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం
- బెదిరింపులకు భయపడేది లేదంటున్న డ్రాగన్
- ఇప్పటికే యూఎస్‌పై 125 శాతం సుంకం
- చర్చలకు ట్రంప్ ఆఫర్.. చైనాకు వాణిజ్య దూత